నేడు 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్'పై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈడీసీ సమన్వయకర్త ప్రొఫెసర్ నాగసుజాత తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని సెమినార్ హాల్‌లో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్నికల్ విభాగం నుంచి అబ్దుల్ ఖాదర్ పాల్గొని, బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పిస్తారన్నారు.

బీజేపీతోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి



బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంతారావు

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని బూత్ 327లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌కుమార్‌గౌడ్, రవి, సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ సబీహ బేగం అధికారులకు సూచించారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్‌లో రూ.1.20కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులు, రూ.35 లక్షలతో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. నాలా పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సయద్ నజీర్, జావీదుద్దీన్, మోయిన్, కృష్ణారావు, జితేందర్, కాశీనాథ్ చారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి: కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



ఎర్రగడ్డలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో బూత్ నెంబర్ 390, 391లలో డివిజన్ నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా మరేమి లేదన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లోని సాయినాగేంద్ర ఆలయంలో గురువారం కార్తీక మాస పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గుజ్జ సత్యం



కృష్ణయ్య నుంచి నియామకపత్రం అందుకుంటున్న గుజ్జ సత్యం

బర్కత్‌పుర, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): బీసీ జేఏసీ నూతన రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యం మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్ష బృందాన్ని బీసీ సంఘాలు, ప్రజా సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపెట్టి ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా అన్ని పక్షాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. మిలియన్ మార్చ్ తరహాలో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు ఎంపీ ఆర్. కృష్ణయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టానుసారంగా పట్టాలు దాటేస్తున్నారు!

- జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదాలు
- ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు
- పరిష్కారంపై దృష్టి పెట్టని రైల్వేశాఖ



ఫతేనగర్ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు ఇష్టానుసారంగా రైలు పట్టాలను దాటుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా పట్టాలను దాటుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. క్రాసింగ్ వద్ద భద్రతా చర్యలు లేక పోవడం.. పట్టాలు దాటితే దూరం తగ్గుతుందని కొందరు, ట్రైన్ మిస్ అవుతుందేమోనన్న తొందరలో మరికొందరు పట్టాలు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రైల్వే స్టేషన్ల వద్ద ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు అలారంను ఏర్పాటు చేసి రైల్వే సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసినప్పటికీ మరికొన్ని ప్రాంతాలలో మాత్రం ఇలాంటి చర్యలు లేక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైల్వే ట్రాక్‌లు ఉన్న ప్రాంతాల వద్ద పాదచారుల వంతెనకు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోక పోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు.

జనావాసాల మధ్యే రైల్వే ట్రాక్‌లు

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్, హైటెక్‌సిటీ, భరత్‌నగర్ రైల్వే స్టేషన్లు జనావాసాల మధ్యనే విస్తరించి ఉన్నాయి. వీటిలో హైటెక్ సిటీ స్టేషన్ ఒక్కటే జనావాసాలకు దూరంగా ఉంది. మిగతా బస్తీలు, కాలనీలన్నీ దాదాపు అంతర్భాగంగా ఉండడటంతో ప్రమాదాలకు ఆస్కారంగా మారాయి. నివాసాల మధ్య నుంచే పట్టాలు ఉండడంతో.. పట్టాలకు అటు, ఇటు వైపు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఫతేనగర్ స్టేషన్ పరిధిలో ఇందిరాగాంధీపురం, శివశంకర్‌నగర్, పిట్టలబస్తీ పక్క నుంచే రైల్వే లైన్ ఉండడంతో ఇక్కడి వారికి పట్టాలు దాటడమే శరణ్యంగా మారింది. పాఠశాల విద్యార్థులు, స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, ప్రయాణికులు, వాహనదారులు సైతం పట్టాల మీదినుంచే రాక పోకలు సాగిస్తున్నారు.

- ఇందిరాగాంధీపురం వెళ్లే దారిలో వంతెన నిర్మించాలని ప్రతిపాదన దీర్ఘ కాలికంగా ఉన్నప్పటికీ అది అమలుకు నోచుకోవడంలేదు. భరత్‌నగర్‌లో పాదచారుల వంతెన నిరుపయోగంగా ఉంది. నాలుగు వరుసలుగా పట్టాలు ఉండడంతో ప్రయాణికులు రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన కంచెల నుంచి పట్టాలు దాటి రావాల్సి వస్తోది. దీంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రతా చర్యలు కల్పిస్తే ప్రయాణికుల ప్రాణాలకు భరోసా ఉంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



వెంగళరావునగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రమేష్



మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ప్రచారం చేస్తున్న సత్యం శ్రీరంగం

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ 50వేల మెజార్టీతో గెలుస్తారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. ఈ మేరకు గురువారం వెంగళరావు నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని రమేశ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మనోహర్, నాయకులు సాయిబాబుచౌదరి సుబ్బారావు, మల్లేష్‌యాదవ్, రత్నాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు ఖాయమని పార్టీ కూకట్‌పల్లి సీనియర్ నాయకుడు సత్యంశ్రీరంగం అన్నారు. గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లోని ఆనంద్‌నగర్, బంజారానగర్, ప్రేమ్‌నగర్, నేతాజీనగర్, రాజీవ్‌నగర్ బస్తీలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహయాదవ్, మస్తాన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవీన్‌యాదవ్‌కు మద్దతుగా..

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌లు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ డిమాండ్

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. వర్సిటీ మెయిన్ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు రిషి, పూజిత్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్ దయనీయంగా ఉందని, రూ.8300కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ఆపడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండిగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూ మెయిన్ గేటు ముందు ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

మాలమహానాడు జిల్లాల ఇన్‌చార్జిల నియామకం

కవాడిగూడ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): జాతీయ మాలమహానాడు జిల్లా ఇన్‌చార్జిలను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు. గురువారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ జాతీయ మాలమహానాడు వ్యవస్థాపకుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సూచనల మేరకు 33 జిల్లాలకు ఇన్‌చార్జీలను ప్రకటించినట్లు తెలిపారు. హైదరాబాద్, సిద్దిపేట, మంచిర్యాల జిల్లాలకు బైరీ రమేష్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి జిల్లాలకు చిప్పల నరసింహారావు, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు ఎ భాస్కర్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు ఆసాది పురుషోత్తం, సిరిసిల్లకు మేడి అంజయ్య, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు బ్యాగరి వెంకటస్వామి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాలకు తుమ్మల రవికుమార్, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆర్ శ్రీరాములు, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు చిట్టిమల్ల సమ్మయ్య, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు అనంతరాములు, హనుమకొండ, కరీంనగర్ జిల్లాలకు వెన్నరాజు, జనగాంకు బుట్టి సత్యనారాయణ, వరంగల్‌కు జెల్ల ప్రభాకర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు నీరటి రాములు, నిజామాబాద్‌కు రాంచందర్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు టి సుధాకర్, ఆదిలాబాద్‌కు బందెల బెంజిమెన్‌లను ఇన్‌చార్జీలుగా నియమించినట్లు తెలిపారు. మాలల హక్కులు, మాల సామాజికవర్గంపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని నూతన ఇన్‌చార్జీలకు పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్

కార్మికుల పక్షాన నిలబడి న్యాయం చేస్తా: రవి

షాపూర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జీతం అందక ఇబ్బంది పడుతున్న ఓ కార్మికుడికి అండగా నిలిచాడు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుడికి రావాల్సిన రూ.35 వేలును షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, దూలపల్లి పారిశ్రామికవాడలో గల ఫ్యూర్‌ఓ నేచురల్ వేర్ హౌస్ కంపెనీలో గణేష్ అనే కార్మికుడు కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నాడన్నారు. అనివార్య కారణాల వల్ల ఉద్యోగం మానేయడంతో గణేష్‌కు రావాల్సిన నెల జీతం కంపెనీ యాజమాన్యం చెల్లించకుండా వేధించిందన్నారు. తోటి కార్మికుల ద్వారా అతను తనను కలిసి విషయం చెప్పడంతో వెంటనే కంపెనీ యాజమాన్యంతో చర్చించి జీతం డబ్బులు ఇప్పించానని తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి న్యాయం చేస్తానని అన్నారు. కార్మిక నాయకులు పాల్గొన్నారు.

కార్మికురాలికి నష్టపరిహారం అందజేత



బాధితురాలికి నష్టపరిహారం అందజేస్తున్న మదన్‌గౌడ్

షాపూర్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికురాలు కృష్ణకుమారి విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు చేయి మిషన్‌లో పడి నాలుగు వేళ్లు తెగిపోయాయి. పరిశ్రమ యాజమాన్యం ఆమెను ఆసుపత్రి జాయిన్ చేసి చేతులు దులుపుకుంది. బాధితురాలుకు న్యాయం జరగకపోవడంతో ట్రేడ్ యూనియన్ నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్‌ను ఆశ్రయించింది. ఆయన పరిశ్రమ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపి బాధితురాలికి నాలుగు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబాన్ని ఆదుకొనే విధంగా ఒప్పించారు. కృష్ణకుమారికి ఉద్యోగం కూడా ఇస్తామని, విశ్రాంతి సమయానికి సంబంధించిన మూడు నెలల జీతం కూడా ఇస్తామని కంపెనీ యాజమాన్యం ఒప్పుకుంది. కాగా, గురువారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధితురాలికి నష్టపరిహారం డబ్బును మదన్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 23, వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 28, బజ్జిమిర్చి 35, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 21, బీన్స్ 55, క్యారెట్ 65, గోబిపువ్వు 30, దొండకాయ 31, చిక్కుడు కాయ 60, గోరుచిక్కుడు 50, బీట్‌రూట్ 40, క్యాప్సికం 50, ఆలుగడ్డ 28, కీర 20, దోసకాయ 13, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 35, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

కూకట్‌పల్లి పోస్టాఫీసులో 24/7 బుకింగ్ సేవలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోస్టాఫీస్‌లో 24/7 బుకింగ్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 29న సికింద్రాబాద్‌లో అధికారికంగా ప్రారంభించినట్లు పోస్టాఫీస్ సీనియర్ సూపరింటెండెంట్ అనన్య ప్రియా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారాలు, సెలవు దినాల్లోనూ 24 గంటల పాటు బుకింగ్స్ కోసం తపాలా కార్యాలయం తెరిచి ఉంటుందన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లో ఉన్న పోస్టాఫీస్‌లో పార్శిళ్లు, స్పీడ్‌పోస్ట్, లెటర్స్, డబ్బు పంపిణీ కోసం పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అంబేడ్కర్ విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు వద్దు

సంఘం నేతల విజ్ఞప్తి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లిలోని హస్మత్‌పేట చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం చుట్టూ ఫెక్సీలు పెట్ట వద్దని అంబేడ్కర్ సంఘం, దళిత సంఘాల నాయకులు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ, అంబేడ్కర్ విగ్రహం చుట్టూ వివిధ పార్టీల నేతలు, స్థానికులు ఫ్లెక్సీలు కడుతున్నారని, ఇక నుంచి కట్టవద్దని వారు కోరారు.



రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక, కంకర కుప్పలు

రోడ్డుపై ఇసుక, కంకరతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్‌లోని అంతర్గత రహదారులపై ఇసుక, కంకర కుప్పలు పేరుకుపోతున్నాయి. ప్రధానంగా ప్లాట్ నెంబర్ 94/ఎ సమీపంలోని లింకు రోడ్డుపై నిత్యం ఇసుక పేరుకుపోవడం, వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురికావడం పరిపాటిగా మారింద ని స్థానికులు చెప్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పేరుకుపోయిన ఇసుక, కంకర కుప్పలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

రాజీవ్‌గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

నిజాంపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి మండలం 'రాజీవ్ గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాల జోరు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈనెల 28న ప్రచురితమైన కథనానికి బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. గురువారం బాధ్యతలు చేపట్టిన కొత్త తహసీల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ భానుచందర్ కార్యాలయ సిబ్బందితో కలిసి రెండు రూములు, రెండు బేస్మెంట్లను సాయంత్రం కూల్చివేశారు. మిగిలిపోయిన నిర్మాణాలను శుక్రవారం తొలగిస్తామని ఆర్ఐ చెప్పారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



శేరిలింగంపల్లిలో ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

గచ్చిబౌలి/ చందానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, చందానగర్‌లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతమైంది. స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ సహాయ కార్యదర్శి అతిక్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్‌లు మాట్లాడారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సబ్ స్టేషన్ 11 కేవీ హెచ్ఏఎల్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్టు ఏఈ చైతన్యభార్గవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇందిరానగర్, సీఎంఆర్ స్కూల్ బ్యాక్ సైడ్, రొడామిస్త్రీనగర్ మెయిన్ రోడ్డు, మార్కండేయనగర్‌లో విద్యుత్ ఉండదన్నారు. ఈ విషయంలో విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నేడు 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్'పై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో 'ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈడీసీ సమన్వయకర్త ప్రొఫెసర్ నాగసుజాత తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని సెమినార్ హాల్‌లో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్నికల్ విభాగం నుంచి అబ్దుల్ ఖాదర్ పాల్గొని, బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పిస్తారన్నారు.

బాచుపల్లి తహసీల్దార్‌గా వాణిరెడ్డి బాధ్యతల స్వీకరణ



నిజాంపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి మండల నూతన తహసీల్దార్‌గా టి.వాణి రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. పది రోజుల క్రితం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పూల్‌సింగ్ ఉప్పల్‌కు బదిలీపై వెళ్లారు. ఉప్పల్‌లో పనిచేస్తున్న వాణిరెడ్డి బాచుపల్లికి బదిలీపై వచ్చారు. గురువారం బాధ్యతలు చేపట్టిన వాణిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంతటివారైనా ఉపేక్షించేంది లేదన్నారు. రెవెన్యూ పరంగా చేయవల్సిన సేవలను అందిస్తామన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

రాజీవ్‌గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజాంపేట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లి మండలం 'రాజీవ్‌గాంధీనగర్‌లో అక్రమ నిర్మాణాల జోరు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈనెల 28న ప్రచురితమైన కథనానికి బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. గురువారం బాధ్యతలు చేపట్టిన కొత్త తహసీల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ భానుచందర్ కార్యాలయ సిబ్బందితో కలిసి రెండు రూములు, రెండు బేస్మెంట్లను సాయంత్రం కూల్చివేవారు. మిగిలిపోయిన నిర్మాణాలను శుక్రవారం తొలగిస్తామని ఆర్ఐ చెప్పారు.



రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక, కంకర కుప్పలు

రోడ్డుపై ఇసుక, కంకరతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్‌లోని అంతర్గత రహదారులపై ఇసుక, కంకర కుప్పలు పేరుకుపోతున్నాయి. ప్రధానంగా ప్లాట్ నెంబర్ 94/ఎ సమీపంలోని లింకు రోడ్డుపై నిత్యం ఇసుక పేరుకుపోవడం, వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురికావడం పరిపాటిగా మారిందని స్థానికులు చెప్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పేరుకుపోయిన ఇసుక, కంకర కుప్పలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



గణేష్‌కు జీతం డబ్బులు అందజేస్తున్న కార్మిక నేత రవి

కార్మికుల పక్షాన నిలబడి న్యాయం చేస్తా: రవి

షాపూర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జీతం అందక ఇబ్బంది పడుతున్న ఓ కార్మికుడికి అండగా నిలిచాడు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుడికి రావాల్సిన రూ.35 వేలును షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దూలపల్లి పారిశ్రామికవాడలో గల ఫ్యూర్‌ఓ నేచురల్ వేర్‌హౌస్ కంపెనీలో గణేష్ అనే కార్మికుడు కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నాడన్నారు. అనివార్య కారణాల వల్ల ఉద్యోగం మానేయడంతో గణేష్‌కు రావాల్సిన నెల జీతం కంపెనీ యాజమాన్యం చెల్లించకుండా వేధించిందన్నారు. తోటి కార్మికుల ద్వారా అతను తనను కలిసి విషయం చెప్పడంతో వెంటనే కంపెనీ యాజమాన్యంతో చర్చించి జీతం డబ్బులు ఇప్పించానని తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా వారి పక్షాన నిలబడి న్యాయం చేస్తానని అన్నారు. సమావేశంలో పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు



కైసర్‌నగర్‌లో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ సరఫరా అవుతుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సిద్ధనోళ్ల సంజీవరెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. స్పందించిన ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం చెట్ల కొమ్మలను తొలగించారు.
- గాజులరామారం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి)

పనులన్నీ నామినేషన్ పైనే!

- అవినీతికి కేరాఫ్‌గా జీడిమెట్లలోని టీజీఐఐసీ ఆఫీస్
- ఐదేళ్లుగా ఒకే కాంట్రాక్టర్‌కు పారిశుధ్య నిర్వహణ పనులు
- టెండర్లు పిలవకుండానే అప్పగింత
- పనులు చేయకుండానే బిల్లులు
- చెత్తకుప్పలు, తుప్పలతో నిండిపోయిన జీడిమెట్ల పారిశ్రామికవాడ



జీడిమెట్లలోని టీజీఐఐసీ కార్యాలయం



పారిశ్రామికవాడలో పేరుకుపోయిన చెత్త

జీడిమెట్ల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని టీజీఐఐసీ కార్యాలయం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు ఆడుతున్న వింత నాటకంతో ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన జీడిమెట్ల నేడు చెత్తకుప్పలు, తుప్పలతో నిండిపోయింది. ప్రతీ సంవత్సరం పారిశుధ్య నిర్వహణకు జీడిమెట్ల ఎస్‌వీ కోపరేటివ్ సొసైటీ, గాంధీనగర్ పారిశ్రామికవాడలకు టీజీఐఐసీ, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నారు. వాస్తవానికి పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రతీ సంవత్సరం టెండర్లు పిలవాలి. అయితే, ఐదేళ్లుగా ఇక్కడ ఓ కాంట్రాక్టర్ తన పలుకుబడితో పాటు అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పిస్తూ టెండర్లు పిలవకుండా చెత్త కాంట్రాక్టు పనులను నామినేషన్‌పై దక్కించుకుంటున్నాడని సమాచారం. అధికారులు కోర్టు కేసుల సాకులు చూపిస్తూ టెండర్లు పిలవడం లేదని కొందరు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

టెండర్లు ఎందుకు పిలవరని ప్రశ్నించిన వారిపై ఇక్కడ తిష్టవేసిన సదరు కాంట్రాక్టర్ అనుచరులు దాడులకు పాల్పడుతున్నారని తెలిసింది. శానిటేషన్ పనులను టీజీఐఐసీ అధికారులను పర్యవేక్షించకుండానే తమ వాటా తీసుకుని కాంట్రాక్టర్‌కు నెలవారీ బిల్లులు చెల్లిస్తున్నారని కొందరు పారిశ్రామికవేత్తలు ఆరోపిస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్, టీఎస్ఐఐసీ ఐలా చైర్మన్లు ఉన్నా.. వీరు ఇక్కడ జరుగుతున్న అవినీతిపై ప్రశ్నించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. టెండర్లు లేకుండా ఒకే వ్యక్తికి ఐదేళ్లుగా నామినేషన్‌పై పనులు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఇప్పటికే కొందరు దళిత సంఘాల సభ్యులు టీఎస్ఐఐసీ చైర్మన్‌తో పాటు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

అయినా కూడా సదరు కాంట్రాక్టర్‌కు ప్రతి నెలా లక్షల రూపాయల బిల్లులు చెల్లిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. జీడిమెట్ల టీఎస్ఐఐసీ కార్యాలయంలో శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులు దృషి సారించాలని, తక్షణమే శానిటేషన్ తదితర పనులకు టెండర్లు పిలవాలని పలువురు పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

కేసు పరిష్కారమైతే టెండర్లు పిలుస్తాం..

జీడిమెట్ల పారిశ్రామికవాడలో పారిశుధ్య నిర్వహణ తదితర పనుల్లో కొంత పర్సంటేజీ పనులను తమకు కేటాయిస్తూ టెండర్లు పిలవాలని కొన్ని దళిత సంఘాల కాంట్రాక్టర్లు కోర్టులో కేసులు వేశారు. ఈ కేసు కోర్టులో పెండింగ్ ఉండటంతో అత్యవసరమైన పనులను నామినేషన్ పద్ధతిలో కేటాయిస్తున్నాం. కేసు పరిష్కారమైతే వెంటనే టెండర్లు పిలుస్తాం.
- సుధాకర్ రెడ్డి, ఐలా మేనేజర్

కార్మికురాలికి నష్టపరిహారం అందజేత



బాధితురాలికి నష్టపరిహారం డబ్బును అందజేస్తున్న కార్మికనేత మదన్‌గౌడ్

షాపూర్‌నగర్, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న మహిళా కార్మికురాలు కృష్ణకుమారి విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు చేయి మిషన్‌లో పడి నాలుగు వేళ్లు తెగిపోయాయి. పరిశ్రమ యాజమాన్యం ఆమెను ఆసుపత్రి జాయిన్ చేసి చేతులు దులుపుకుంది. బాధితురాలుకు న్యాయం జరగకపోవడంతో ట్రేడ్ యూనియన్ నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్‌ను ఆశ్రయించింది. ఆయన పరిశ్రమ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపి బాధితురాలికి నాలుగు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబాన్ని ఆదుకోనే విధంగా ఒప్పించారు. కృష్ణకుమారికి ఉద్యోగం కూడా ఇస్తామని, విశ్రాంతి సమయానికి సంబంధించిన మూడు నెలల జీతం కూడా ఇస్తామని కంపెనీ యాజమాన్యం ఒప్పుకుంది. కాగా, గురువారం షాపూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధితురాలికి నష్టపరిహారం డబ్బును మదన్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి పోస్టాఫీసులో 24/7 బుకింగ్ సేవలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోస్టాఫీస్‌లో 24/7 బుకింగ్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 29న సికింద్రాబాద్‌లో అధికారికంగా ప్రారంభించినట్లు పోస్టాఫీస్ సీనియర్ సూపరింటెండెంట్ అనన్య ప్రియా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారాలు, సెలవు దినాల్లోనూ 24 గంటల పాటు బుకింగ్స్ కోసం తపాలా కార్యాలయం తెరిచి ఉంటుందన్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లో ఉన్న పోస్టాఫీస్‌లో పార్శిళ్లు, స్పీడ్‌పోస్ట్, లెటర్స్, డబ్బు పంపిణీ కోసం పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా కార్తీక మాసం పూజలు

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్‌లోని సాయినాగేంద్ర ఆలయంలో గురువారం కార్తీక మాస పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి సాయినాథుడికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అభివృద్ధి పనుల పరిశీలన

అల్లాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ సబీహ బేగం అధికారులకు సూచించారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోబాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం పనులు, రూ.35 లక్షలతో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. నాలా పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సయద్ నజీర్, జావీదుద్దీన్, మోయిన్, కృష్ణారావు, జితేందర్, కాశీనాథ్ చారి తదితరులు పాల్గొన్నారు.



గుజ్జ సత్యంకు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ ఆర్. కృష్ణయ్య

బీసీ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గుజ్జ సత్యం

బర్కత్‌పుర, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఎంపీ ఆర్. కృష్ణయ్య సారథ్యంలో ఏర్పాటైన బీసీ జేఏసీకి నూతన రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం నియమితులయ్యారు. ఈ మేరకు గుజ్జ సత్యంకు కృష్ణయ్య గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్ష బృందాన్ని, బీసీ, ప్రజా సంఘాలను ఢిల్లీకి తీసుకెళ్లి మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుపెట్టి ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా అన్ని పక్షాలను కలుపుకొని మిలియన్ మార్చ్ తరహాలో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు. కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు ఎంపీ ఆర్. కృష్ణయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మాలమహానాడు జిల్లాల ఇన్‌చార్జిల నియామకం



జిల్లాల ఇన్‌చార్జిలను ప్రకటిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్

కవాడిగూడ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి) : జాతీయ మాలమహానాడు జిల్లాల ఇన్‌చార్జిలను రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు. గురువారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ జాతీయ మాలమహానాడు వ్యవస్థాపకుడు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సూచనల మేరకు తెలంగాణలోని 33 జిల్లాలకు ఇన్‌చార్జిలను ప్రకటించినట్లు తెలిపారు. హైదరాబాద్, సిద్దిపేట, మంచిర్యాల జిల్లాలకు బైరీ రమేష్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి జిల్లాలకు చిప్పల నరసింహారావు, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు ఎ భాస్కర్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు ఆసాది పురుషోత్తం, సిరిసిల్లకు మేడి అంజయ్య, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు బ్యాగరి వెంకటస్వామి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాలకు తుమ్మల రవికుమార్, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆర్ శ్రీరాములు, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు చిట్టిమల్ల సమ్మయ్య, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు అనంతరాములు, హనుమకొండ, కరీంనగర్ జిల్లాలకు వెన్నరాజు, జనగాంకు బుట్టి సత్యనారాయణ, వరంగల్‌కు జెల్ల ప్రభాకర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు నీరటి రాములు, నిజామాబాద్‌కు రాంచందర్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు టి సుధాకర్, ఆదిలాబాద్‌కు బందెల బెంజిమెన్‌లను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు ఆయన తెలిపారు. మాలల హక్కులు, మాల సామాజికవర్గంపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి శక్తివంచన లేకుండా కృషిచేయాలని నూతన ఇన్‌చార్జిలకు ఆయన పిలుపునిచ్చారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి: ఏబీవీపీ



జేఎన్‌టీయూ మెయిన్ గేటు ముందు ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. వర్సిటీ మెయిన్ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు రిషి, పూజిత్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్ దయనీయంగా ఉందని, రూ.8300కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ఆపడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండిగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా పట్టాలు దాటేస్తున్నారు!

- జాగ్రత్తలు పాటించకపోవడంతో ప్రమాదాలు
- ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు
- పరిష్కారంపై దృష్టి పెట్టని రైల్వేశాఖ



ఫతేనగర్ రైల్వే స్టేషన్‌లో పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

బాలానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు ఇష్టానుసారంగా రైలు పట్టాలను దాటుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా పట్టాలను దాటుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. క్రాసింగ్ వద్ద భద్రతా చర్యలు లేక పోవడం.. పట్టాలు దాటితే దూరం తగ్గుతుందని కొందరు, ట్రైన్ మిస్ అవుతుందేమోనన్న తొందరలో మరికొందరు పట్టాలు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. రైల్వే స్టేషన్ల వద్ద ప్రయాణికులను అప్రమత్తం చేసేందుకు అలారంను ఏర్పాటు చేసి రైల్వే సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసినప్పటికీ మరికొన్ని ప్రాంతాలలో మాత్రం ఇలాంటి చర్యలు లేక పోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రైల్వే ట్రాక్‌లు ఉన్న ప్రాంతాల వద్ద పాదచారుల వంతెనకు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోక పోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు.

జనావాసాల మధ్యే రైల్వే ట్రాక్‌లు

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్, హైటెక్‌సిటీ, భరత్‌నగర్ రైల్వే స్టేషన్లు జనావాసాల మధ్యనే విస్తరించి ఉన్నాయి. వీటిలో హైటెక్ సిటీ స్టేషన్ ఒక్కటే జనావాసాలకు దూరంగా ఉంది. మిగతా బస్తీలు, కాలనీలన్నీ దాదాపు అంతర్భాగంగా ఉండడటంతో ప్రమాదాలకు ఆస్కారంగా మారాయి. నివాసాల మధ్య నుంచే పట్టాలు ఉండడంతో.. పట్టాలకు అటు, ఇటు వైపు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఫతేనగర్ స్టేషన్ పరిధిలో ఇందిరాగాంధీపురం, శివశంకర్‌నగర్, పిట్టలబస్తీ పక్క నుంచే రైల్వే లైన్ ఉండడంతో ఇక్కడి వారికి పట్టాలు దాటడమే శరణ్యంగా మారింది. పాఠశాల విద్యార్థులు, స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, ప్రయాణికులు, వాహనదారులు సైతం పట్టాల మీదినుంచే రాక పోకలు సాగిస్తున్నారు.

- ఇందిరాగాంధీపురం వెళ్లే దారిలో వంతెన నిర్మించాలని ప్రతిపాదన దీర్ఘ కాలికంగా ఉన్నప్పటికీ అది అమలుకు నోచుకోవడంలేదు. భరత్‌నగర్‌లో పాదచారుల వంతెన నిరుపయోగంగా ఉంది. నాలుగు వరుసలుగా పట్టాలు ఉండడంతో ప్రయాణికులు రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన కంచెల నుంచి పట్టాలు దాటి రావాల్సి వస్తోంది. దీంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రతా చర్యలు కల్పిస్తే ప్రయాణికుల ప్రాణాలకు భరోసా ఉంటుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

గచ్చిబౌలి/ చందానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, చందానగర్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతమైంది. స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి అథిక్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్‌లు మాట్లాడారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్లను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లిలో ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



వెంగళరావునగర్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీహరి తదితరులు

జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే: మంత్రి వాకిటి శ్రీహరి

మియాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వెంగళరావునగర్‌లో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు డా. దయానంద్, విజయకుమార్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. చేతి గుర్తుకు ఓటేసి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, వసీం, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌బాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు మిషన్లను అందజేస్తున్న పెగాసిస్టమ్స్ ప్రతినిధులు

మహిళా సాధికారతకు కృషి: ప్యారెంటైన్

రాయదుర్గం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్టు పెగాసిస్టమ్స్ గ్లోబల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కేట్ ప్యారెంటైన్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయాన్ని ఆమె సందర్శించి మహిళా పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆధునిక సెలాయింగ్ మిషన్లు అందుకున్న సుమారు 20మంది మహిళలు తమ విజయకథలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారు స్వగృహాధారిత టైలరింగ్ వ్యాపారాలను ప్రారంభించి ఆర్థిక స్థిరత్వాన్ని సాధించారని ప్యారెంటైన్ తెలిపారు. కార్యక్రమంలో పెగాసిస్టమ్స్ హెడ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య, హ్యూమన్ రిసోర్స్ వైస్ ప్రెసిడెంట్ స్మృతిమాథుర్, లీగల్, సీఎస్ఆర్‌హెడ్ ఇండియా సుయోధన్, ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



చాంద్‌పాషాకు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

శ్రీరామ్‌నగర్ ఏ-బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహించాలి

గచ్చిబౌలి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కాలనీ ఏ-బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు గురువారం కాలనీ గౌరవ అధ్యక్షుడు చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న కమిటీతో మాట్లాడి కాలనీ వాసులకు సమాచారం అందజేస్తామని చాంద్‌పాషా స్థానికులకు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు బలరాంయాదవ్, అవదీష్, నారాయణ, డా.మల్లేష్, రమేష్‌యాదవ్, రాజమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి'

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద ఏబీవీపీ నాయకులు ధర్నా నిర్వహించారు. వర్సిటీ మెయిన్ గేటు ముందు బైఠాయించి ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఏబీవీపీ నాయకులు రిషి, పూజిత్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్ దయనీయంగా ఉందని, రూ.8300కోట్ల స్కాలర్‌షిప్ బకాయిలను ఆపడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండిగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని బూత్ 327లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వినోద్‌కుమార్, రవి, సునీల్ పాల్గొన్నారు.

గోల్ఫ్ సదస్సు ప్రారంభం



గోల్ఫ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న గోల్ఫ్ అండ్ టర్ఫ్ సదస్సును డాక్టర్ టి.వి నాగేంద్ర ప్రసాద్ (రిటైర్డ్ ఐఎఫ్ఎస్) ప్రారంభించారు. గురువారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో ఈ సదస్సును నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని గోల్ఫ్‌కు జోడించడం, భవిష్యత్‌లో గోల్ఫ్ క్రీడలో వచ్చే మార్పుల గురించి చర్చించారు.

- హైదరాబాద్(ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి)

సీఆర్ ఫౌండేషన్ సందర్శన

మియాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): చండ్ర రాజేశ్వర రావు ఫౌండేషన్‌ను గురువారం సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన రామకృష్ణ పాండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా వారిని సీఆర్ ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమ డైరెక్టర్ చెన్నకేశవరావు సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాఘవాచారి, డా.కూనంనేని రజిని, లలిత తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ విజయం ఖాయం'

హైదర్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ 50వేల మెజార్టీతో గెలుస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌లు ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా గురువారం వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించి కాంగ్రెస్‌కు ఓట్లు వేసి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చందానగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించింది. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

నవంబరు 15న వీకెండ్ టూరిజంపై కాన్ఫరెన్స్

రాయదుర్గం, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్‌లో "బిల్డింగ్ ది వీకెండ్ టూరిజం ఎకానమీ" పేరుతో నవంబర్ 15న హాఫ్‌డే కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌టీసీసీఐ టూరిజం కమిటీ చైర్మన్ ప్రకాశ్, కో చైర్మన్ రామచంద్రంలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం టీఎఫ్‌ఎతఈఐ, ప్రగతి రిసార్ట్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. తెలంగాణాకు ఉన్న రోడ్డు, రైలు కనెక్టివిటీ 150-250కిలోమీటర్ల పరిధిలో ఉన్న అందమైన పర్యాటక గమ్యస్థానాలు, వారసత్వ ప్రాంతాలు, రాష్ట్రాన్ని వీకెండ్ టూరిజంగా అభివృద్ధి చేసేందుకు ఉపయోగపడుతుందని వారు అన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిదిలోని ప్రజాషెల్టర్స్ ప్రాంతంలో ఉన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, తాగునీటి కొరత, ఇతర సమస్యలను దశల వారీగా త్వరలోనే పూర్తి చేస్తామని కార్పొరేటర్ స్థానికులకు హామీనిచ్చారు. పార్కు అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామన్నారు. మియాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానిక నాయకులు, ప్రతాప్‌రెడ్డి నరేందర్‌రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.